ప్రకాశం జిల్లా తేది:17.04.2025

**నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ. ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి**

ప్రకాశం జిల్లా పరిధిలో లా & ఆర్డర్, నేరాలు & ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కొమరోలు మండలం, పురుషోత్తంపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి అనే వ్యక్తి మరియు పీసీ పల్లి మండలం, లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన బద్దల రత్నారెడ్డి ( కాంట్రాక్టర్) గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ గారికి అత్యాధునిక సాంకేతికత కూడిన *DJI Air3s* డ్రోన్ కెమెరాలను అందచేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్పూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్ లను బహుకరించడం అభినందనీయమన్నారు. డ్రోన్ లను కొమరోలు మరియు పీసీ పల్లి పోలీస్ స్టేషన్ లకు జిల్లా ఎస్పీ గారు అందచేశారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు
డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు.

కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతల కొరకు ప్రజలకు సీసీ కెమెరాలు మీద కొమరోలు కానిస్టేబుల్ శివరామకృష్ణ అవగాహన కల్పించి ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. జిల్లా ఎస్పీ గారు కానిస్టేబుల్ శివరామకృష్ణను అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పి ఈశ్వర్ సాయి యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై జై నాగరాజు, పీసీ పల్లి ఎస్ఐ కోటయ్య, ముత్యాల రామిరెడ్డి కుటుంబ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, రత్నారెడ్డి బంధువులు అంజిరెడ్డి గ్రామ సర్పంచ్ మాలకొండయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.












